# ఎవరికి ఎవరు?

డా॥ టి. విమల

రోజులాగే ఆ రోజు—ఆఫీసు ముగిసిన తర్వాత ఇల్లు చేరుకున్నాను.

అయితే—

రోజూ నేను ఇల్లు చేరుకునే వేళకి గుమ్మం లోనే గుమ్మడికాయలా నిండుగా కూర్చొని—'ఏం బాబూ! ఆఫీసునుంచేనా?' అని బోసి నవ్వుతో పలకరించే మా ఇంటి యజమానురాలు—మంగాయమ్మగారు—ఆరోజు నా క్కనిపించలేదు.

అందుకే ఆశ్చర్యపోయాను.

బామ్మగారికి వంటో బాపుండలేదా! ఏమిటి? అని నాలో నేను అనుమానపడుతూనే 'బామ్మా! బామ్మా!' అంటూ లోపలికి నడిచాను.

అదేమి అనుబంధమో ఏమోగాని—ఉద్యోగరీత్యా నే నా వూరువచ్చి మూడు సంవత్సరాలైంది. ఆ ఇంట్లోకి అద్దెకు వచ్చి రెండు సంవత్సరాలైంది. ఈ రెండు సంవత్సరాలలోనూ నేనూ, బామ్మగారు ఎంతగానో కలిసిపోయాం. నాకు బామ్మగారిని చూసందే నిద్రపట్టదు. బామ్మగారికీ అంతే!

అటువంటి బామ్మగారు ఆరోజు మామూలుగా కనిపించకపోయేసరికి నాకేదో దిగులనిపించింది.

నేను లోపలికి వెళ్ళేసరికి లోపల నా క్కనిపించిన దృశ్యం నన్ను నిలువునా క్రుంగదీసింది.

బామ్మగారు మంచంమీద పడుకొని నిండుగా దుప్పటి కప్పుకొని ఉన్నారు. పోనీ నిద్రపోతున్నారా? అని అనుకోడానికి కూడా ఆస్కారం లేదు. అప్పుడు సమయం ఆరు గంటలు కావస్తోంది. అసలా సమయంలో నిద్ర పోవటం మనేది ఈ రెండు సంవత్సరాలలోనూ నే నేనాడూ గమనించ లేదు.

అందుకే అనుమానం వచ్చి బామ్మగారి మంచం దగ్గరికి వెళ్ళి—"బామ్మా! బామ్మా!" అంటూ పిలిచాను.

నా పిలుపుకి సమాధానం లేదు.

మళ్ళీ పిలిచాను.

ఈసారి మనిషి పలక లేదు గాని ముఖంమీంచి దుప్పటి క్రిందికి జరిగింది. కళ్ళు తెరిచి నన్ను చూచింది.

"బామ్మా!...ఏమైంది?.." ఆదుర్దాగా అడిగాను.

"వంట్లో బాపుండలేదు బాబూ!" అంది బామ్మ. ఆమె మాటలు ఎక్కడో నూతిలోంచి వస్తున్నట్లుగా అతి నెమ్మదిగా వినబడుతున్నాయి.

"ఏమైంది బామ్మా!" అంటూ బామ్మగారి



పునః ప్రారంభము జూన్ 3 వ తారీఖు నుండి !

హల్లో! ఏమిటి మీరు ఆలోచిస్తున్నారు ?

మీ పిల్లల చదువు గురించేనా ?

ఆ... ఆ... ఇకవద్దు మీ ఆ ఆ చన

ఇక మీకు వద్దు ఆ చింత --- మేము వున్నాము మీ చెంత

1962 సం. లో మీ పిల్లల కోసం ఈ సంస్థను స్థాపించాము. మీ ఆదరాభిమానాలతో మీ చిన్నారుల భవిష్యత్తుకు బాటలు తీర్చి దిద్దుతూ దినదిన ప్రవర్ధమానంగా వెలుగుబాటలోకి సాగిపోతోంది.

సైనికస్కూలు కోరుకొండ, డెహరాడూన్ మిలిటరీ కాలేజి, పబ్లిక్ స్కూల్సులో ప్రవేశమునకు కేంద్ర స్కాలర్‌షిప్ పరీక్షలు, తాడికొండ, సర్వేల్లి, కొడిగన్‌హల్లి, వికారాబాద్ రాష్ట్ర రెసిడెన్షియల్ స్కూల్సు ప్రవేశ పరీక్షలకు, మొదలయిన కాంపిటేటివ్ పరీక్షలకు శిక్షణ నిచ్చుటలో పేరెన్నికగన్న దక్షిణ భారతదేశము నందలి ప్రప్రథమ సంస్థ.

స్థాపితం: 1962 ఫోన్: 22084



# శ్రీ విద్యావిహార్

(ఆదర్శ గురుకుల విద్యాసంస్థ)

రింగ్‌రోడ్ లలితానంద నగర్,

నవభారత్ గెస్ట్‌హౌస్ దగ్గర.

గుంటూరు-522 006.

పట్టణ వాతావరణమునకు దూరంగా ప్రశాంత వాతావరణములో బాలబాలికలకు ఇంటిని మరపించు చక్కని హాస్టలు కలదు.

## నర్సరీ నుండి మెట్రిక్ వరకు

ఇంగ్లీషు మరియు తెలుగు మీడియంలో బోధన

స్థానికులకు స్కూలు బస్సు సౌకర్యము కలదు.

వివరములకు వెంటనే ఉచిత ప్రాస్‌పెక్టస్‌కై వ్రాయండి.

ప్రిన్సిపాల్ :
యం. వి పూర్ణచంద్రరావు

డైరెక్టర్ :
యం. వి. రామకృష్ణారావు

Applications are invited from experienced teachers to teach English medium classes. Preference will be given to Anglo-Indians, Tamilians and Keralites.

నుదుటిమీద చెయ్యివేసి క్షణకాలం నివ్వెరపోయాను.

నుదురు పెనం కాలినట్లు కాలుతోంది.

"ఇంత జ్వర తీవ్రత ఉన్నప్పుడు నాకు కబురెందుకు చెయ్యలేదు బామ్మా !" నొచ్చుకుంటూ అన్నాను.

నా ముఖంలోకి అదోమాదిరిగా చూచింది బామ్మగారు. "ఏదో కొంచెం నలతేగా, అదే తగ్గిపోతుందిలే అనుకున్నాను. కాని మధ్యాహ్నంనుంచీ మరీ ఎక్కువైపోయింది. నిలబడలేకపోతున్నాను. కూర్చోలేకపోతున్నాను" అంది బామ్మగారు.

బామ్మగారిని ఆ స్థితిలో చూస్తుంటే నా గుండె తరుక్కుపోతోంది. ఇంత వృద్ధాప్యంలో ఉండి కూడా కొడుకు ఉండీ కొడుక్కిదూరంగా దిక్కు మొక్కూ లేని ఏకాకిలా ఉంటోన్న బామ్మగారంటే నా కదో విధమైన జాలి !

బామ్మ గారెప్పుడూ 'కొడుకు..కొడుకు' అని కలవరిస్తుంది. కాని ఆ కొడుకు తల్లిని గురించి అంతగా పట్టించుకున్నట్లు నా కనిపించలేదు. నే నా ఇంట్లోకి వచ్చిన ఈ రెండేళ్ళలోమా బామ్మగారి కొడుకుని నేను చూళ్ళేదు. ఆ కొడుకు తల్లి దగ్గరికి వచ్చిన చాయలు కూడా నా క్కనిపించలేదు. ప్రస్తుతం అతగాడు భార్యా పిల్లలతో లాటిన్ అమెరికాలో మంచి ఉద్యోగంలోనే ఉన్నాడు. రెండు చేతులా సంపాదిస్తున్నాడు కూడా.

అదేమి విచిత్రమో ఇటువంటి వృద్ధాప్యంలో ఉన్న తల్లిని వదిలి ఆ సుపుత్రుడికి విదేశాల్లో ఎలా ఉండ బుద్దేస్తోందో మరి ! !

"బాబూ !" బామ్మగారు పిలుస్తుంటే ఆలోచనలనుండి తేరుకున్నాను.

"ఏమిటి బామ్మా !" నేను కూర్చున్న కుర్చీని ఆమె దగ్గరికి జరుపుకుంటూ అన్నాను.

"భోజనం చేశావా బాబూ !" అంది బామ్మ ఆప్యాయత ఉట్టిపడే స్వరంతో. ఆమె అంత ఆప్యాయంగా అడుగుతుంటే నాకు నిజంగానే ఆకలి అనిపించింది—ఆకలి లేకపోయినా.

"నా భోజనానికేంలేగాని, ఉదయం నుంచి నువ్వేమైనా ఎంగిలిపడ్డావా, బామ్మా?" అడిగాను.

లేదన్నట్లు తలూపింది బామ్మగారు.

"పోనీ, ఇప్పుడు పాలూ, రొట్టె తీసుకో, బామ్మా!" అన్నాను.

"వద్దు, బాబూ !"

"సరేలే బామ్మా ! నేను వెళ్ళి డాక్టరుగార్ని పిలుచుకువస్తాను" అంటూ లేచి నిలబడ్డాను.

"ఎందుకు బాబూ ! ఈమాత్రం జ్వరానికే డాక్టరూ, మందులూ" అంది బామ్మగారు.

బామ్మగారి మాటల్ని లెక్క చెయ్యకుండా గబగబ బయటికి నడిచాను.

కొంచెంసేపట్లో మా వీధి చివరన క్రొత్తగా ప్రాక్టీసు పెట్టిన ఒక కుర్ర డాక్టర్ని పిలుచుకు వచ్చాను.

ఆ డాక్టరుగారు మా బామ్మగారిని స్టెతస్కోపుతో కాసేపు పరీక్షించి, ఒక ఇంజక్షన్ చేసి,

రెండు రకాల మందులు రాసిచ్చి అవి ఎలా ఎప్పుడెప్పుడు వాడాలో కూడా వివరంగాచెప్పి వెళ్ళిపోతూ నన్ను బయటికి పిలిచి"—కండిషన్ అంతగా బాగుండలేదు, ఈ రాత్రికి కాస్త జాగ్రత్తగా కనిపెట్టుకొని ఉండండి. ఈ రాత్రికి గండం దాటితే ఏ భయమూ లేదు. అవసరమైతే నన్ను పిలవండి. నేను రాసిచ్చిన మందులుమాత్రం నేను చెప్పినట్లు ప్రతి నాలుగు గంటలకీ ఒకసారి వెయ్యండి. జాగ్రత్త" అని ఒకబుల్లి ఉపన్యాసం లాంటిది ఇచ్చి నేను ఇచ్చిన ఫీజు జేబులో పెట్టుకొని వెళ్ళిపోయాడు.

ఆ కుర్ర డాక్టరు వెళ్ళిపోగానే నాలో వణుకు ప్రారంభమైంది. ఏమిటి! బామ్మగారికి అంత సీరియస్‌గా ఉందా? ఈ రాత్రికి జాగ్రత్తగా చూచుకోమని సలహా కూడా ఇచ్చాడు కుర్ర డాక్టరు. ఒకవేళ ఈ రాత్రికి బామ్మగారు చనిపోతే! నిజంగా చచ్చిపోతుందా? కొడుకు దగ్గరలేకుండా బామ్మగారు చనిపోతే ఎలా? ఆమె ఖర్మకాండ ఎవరు చేస్తారు? ఒకవేళ ఇప్పుడే ఆమె కొడుక్కి టెలిగ్రాం ఇస్తే అంత తొందరగా వస్తాడా? పోనీ...బామ్మగారి ప్రాణం పోయేలోగా నైనా వస్తాడా? ఒకవేళ ఆమె కొడుకు రాకపోతే ఆమెకు తలకొరివి ఎవరుపెడతారు?

ఆలోచనలతో బుర్ర వేడెక్కిపోతుంటేమళ్ళీ బామ్మగారి దగ్గరికి వచ్చాను నిస్పృహాయంగా అడుగులో అడుగు వేసుకుంటూ.

"ఏం బాబూ! డాక్టరుగారు ఏమన్నారు?" అడిగింది బామ్మ.

"ఏం కంగారు పడక్కర్లేదన్నారు బామ్మా! రేపు తెల్లారేసరికల్లా లేచి మామూలుగా తిరుగుతా వన్నారు." ఒక అందమైన అబద్ధం అతి సునాయాసంగా అల్లేశాను.

అలా బామ్మగారితో చెప్పగలిగానే కాని ఏదేదో అనుమానం నన్ను కలవరపెడుతోంది. నాలో అనుమానం సంగతి ఎలా ఉన్నా రోగికి ప్రస్తుతం కావలసింది కాన్ఫిడెన్స్! అందుకే అలా అబద్ధం చెప్పాను.

బామ్మగారు మాట్లాడలేదు.

"బాబూ! నువ్వు భోజనం చేసిరా ముందు" అంది బామ్మ కాస్సేపటికి, తన ఆరోగ్యం కంటే నా భోజనమే ముఖ్యమైనట్లు.

"నా భోజనానికేంలే బామ్మా! నే వెళ్ళి డాక్టరుగారు రాసిచ్చిన మందులు కొనుక్కొస్తాను" అంటూ వెనక్కి తిరిగాను.

"బాబూ! డబ్బులు తీసుకువెళ్ళు" అంది బామ్మ.


నేను ఆగలేదు. "డబ్బు లేముందిలే బామ్మా! ముందు మీరు ప్రశాంతంగా పడుకోండి" అంటూ గబగబ బయటికి నడిచాను.

రోజూ నేను చేసేది హోటల్ భోజనమే! కాని నేను హోటల్లో భోజనం చెయ్యడం బామ్మగారికి ఇష్టముండేది కాదు.

'నువ్వు తినే భోజనానికి హోటల్‌కి వెళ్ళాలా ఏమిటి, బాబూ! మా ఇంట్లోనే తిను" అనేది బామ్మగారు. కాని అందుకు నే నంగీకరించలేదు. వృద్ధాప్యంలో ఈ భోజనం కండుకోడానికి కళ్ళు కనిపించక నానా అవస్థలూ పడే బామ్మగారికి, నేనూ తోడై మరింతగా బాధపెట్టడం నా కిష్టం లేదు. ఈ విషయంలోనే అప్పుడప్పుడూ నాకూ బామ్మగారికి మనస్పర్థలు వచ్చేవి. అయినా అది తాత్కాలికమే! వెంటనే మళ్ళీ ఇద్దరం ఒకటై పోయేవాళ్ళం.

నా కెందుకో ఈ రోజు భోజనం చెయ్యాలని పించలేదు.

అందుకే ముందుగా మెడికల్ షాపుకెళ్ళి డాక్టరుగారు రాసిచ్చిన మందులు కొని తర్వాత ఒక బ్రెడ్డుకొని, తర్వాత హోటల్‌కి వెళ్ళి ఫ్లాస్కులో రెండు బ్రూ కాఫీ పోయించుకొని, నేనూ ఒక కాఫీ త్రాగి బయలుదేరాను.



ఆదినారాయణ స్వామి

నా కాళ్ళు ఇంటివైపు నడుస్తున్నాయే గాని, ఆలోచనలు మాత్రం బామ్మగారి చుట్టూ తిరుగుతున్నాయి. బామ్మగారిది మామూలు జ్వరం అనిపించడం లేదు నాకు ఏదో కొంపలుముంచే జ్వరమే కావచ్చు. అందులోనూ డాక్టరుగారు కూడా అనుమానంగానే చెప్పాడు.

బామ్మగారు చనిపోతే ఎలా?

నా కెందుకో గుండెను పిండినట్లయింది. అవును మరి! నాకూ — బామ్మగారికీ మధ్య ఉన్న అనుబంధం అలాంటిది. నన్ను కొడుకులా చూసుకొంటుంది. ఏ పండుగ వచ్చినా, పబ్బం వచ్చినా నా భోజనం బామ్మగా రింట్లోనే రక రకాల పిండివంటలు నాకోసం చేసి నా ప్రక్కనే కూర్చొని కొసరి కొసరి వడ్డించి మరీ తినిపిస్తుంది.

'ఇన్ని వంటలు ఎందుకు బామ్మా' అని నేనంటే—

"కొడుకు ఎలాగూ దగ్గర లేడుగదా బాబూ! నా చేతి వంటకాలు తినే అదృష్టం వాడికి ఉన్నా లేకపోయినా కనీసం కొడుక్కి ప్రేమగా ఆప్యాయంగా వంటలు చేసిపెట్టే అదృష్టానికి నెలాగూ నోచుకోలేదు. అందుకే బాబూ! నీలో ఈ కాస్సేపైనా నా కొడుకుని చూచుకొని తృప్తిపడనీ బాబూ" అనేది బామ్మ.

ఆ మాటలంటున్నప్పుడు బామ్మగారి కళ్ళల్లో సుళ్ళు తిరిగే కన్నీళ్ళు నన్ను కలవరపరచేవి.

"అదేమిటి బామ్మా! ఈ వృద్ధాప్యంలో మీరంతగా దిగులుపడకపోతే కొడుకు దగ్గరికే వెళ్ళి ఉండకపోయారా!" అన్నాను బామ్మగారి అభిప్రాయం తెలుసుకోవాలనే ఉద్దేశంతో.

నా మాటలు విని బామ్మగారు నవ్వారు. ఆ నవ్వులో జీవంలేదు.

"బాబూ! కన్న బిడ్డలమీద ప్రతి తల్లి తండ్రికీ ఏవేవో కోరికలుంటాయి! నాకూ అలాగే ఎన్నో కోరికలున్నాయి. కనీసం ఈ వృద్ధాప్యంలో నైనా కొడుకు సమక్షంలో ఉండాలనీ, కొడుకు చేతుల్లోనే ప్రాణాలు విడవాలనీ ప్రతి తల్లి కోరుకుంటుంది. కాని నే నా అదృష్టానికి నోచుకో లేదు" అనేది బామ్మగారు.

"అదేమిటి, బామ్మా! అలా దిగులుపడతావ్? బంగారం లాంటి కొడుకున్నాడు. విదేశాల్లో రెండు చేతులా సంపాదిస్తున్నాడు. నీకేం లోటు బామ్మా!" అన్నాను బామ్మగారిని నోదార్చాలనే ఉద్దేశంతో.

బామ్మగారు పేలవంగా నవ్వేవారు.

"అవును బాబూ! నా కొడుకు ఇంజనీరు. అందులోనూ చాలా పెద్ద ఇంజనీరు. విదేశాల్లో పనిచేస్తూ నెలకు ఎన్నో వేలు సంపాదిస్తున్న ప్రయోజకుడు. కాని బాబూ! వాడ్ని అంత ప్రయోజకుడ్ని చెయ్యడానికి నేనెంత కష్ట పడ్డానో తెల్సా, బాబూ! వాడి చిన్నతనంలోనే వాడి నాన్నగారు కన్నుమూశారు. అప్పట్నుంచీ వాడికి తండ్రినీ, తల్లినీ నేనే అయి పెంచాను. పెద్దవాడ్ని చేశాను. పెద్ద చదువులు చెప్పించాను. వాడి అభివృద్ధికి నేను అహర్నిశలూ శ్రమించాను. నేను తిన్నా, తినకపోయినా రెండుపూటలూ మంచి కూరలతో భోజనం పెట్టాను. నేను మంచి బట్టలు కట్టినా కట్టకపోయినా వాడికిమాత్రం ఎప్పుడూ మంచి బట్టలే కుట్టించేదాన్ని. వాడికి ఏ లోటూ రాకుండా కంటికి రెప్పలా పెంచాను, బాబూ! నా కొడుకుని ఇంతటివాడిని చెయ్యడానికి నాకేదో వెనకాలఉండి చెయ్యలేదు బాబూ ఒక్కగా నొక్క కొడుకు—వాడు బాగుపడాలనీ వాడు పచ్చగా తిరుగుతుంటే చూచి ఆనందించా లనీ ఏ తల్లికి ఉండదు బాబూ! ఆ ఆలోచనతోనే అంతటివాడ్ని చేశాను. మేము ఉన్నవాళ్ళం కాదు, బాబూ! మావారు బడిపంతులుగా పనిచేసేవారు ఆయన పోయిన తర్వాత ఆయనకు వచ్చిన

[illegible] తెలుసుకోవే ఒక ప్రక్క ఇంటిని చూసుకుంటూ, మరో ప్రక్క వాడిని ఇంతవాణ్ణి చేశాను. కాని బాబూ! వాడు పెద్దవాడైన తర్వాత, గొప్ప ఉద్యోగి అయిన తర్వాత—గొప్ప కుటుంబంతో గొప్పింటి పిల్లను పెళ్ళాడిన తర్వాత ఈ పేదతల్లి అవసరం లేకపోయింది బాబూ! అందుకే ఈ ముసలి తల్లిని మరిచిపోయాడు. ఇండియాలో ఉన్నంతకాలం అత్తవారింటికి పండుక్కో, పబ్బానికో వచ్చి వారం పది రోజులు ఉండేవాడు కాని, కన్న తల్లి దగ్గర ఒక్క రోజు కూడా ఉండేవాడు కాదు బాబూ! ఏదో చుట్టం చూపుగా అప్పుడప్పుడూ వచ్చి చూచి పోతుండేవాడు. అదే బాబూ! మా ఇద్దరి మధ్యా ఉన్న అనుబంధం" అని వాపురుమనేది బామ్మగారు.

నాకు జాలేసింది.

"పోనీ బామ్మా! మీరైనా మీ అబ్బాయి దగ్గరికి వెళ్ళి ఉండవచ్చుగదా! ఇలా ఒంటరిగా ఈ ఇంట్లో ఉండకపోతే" అన్నాను ఒకరోజు.

నా ప్రశ్నకు వేదాంతిలా నవ్వింది బామ్మగారు. "ఆ ముచ్చటమూ తీరిపోయింది బాబూ! ఒంటరిగా ఒక్కదాన్నే ఈ ఇంట్లో బిక్కు బిక్కు మంటూ ఉండలేక—రోజూ వండుకు తినే ఓపికలేక శేషజీవితాన్ని కొడుకు దగ్గరే గడపుదామనే ఉబలాటంతో—నా కొడుకు రమ్మనకపోయినా—సిగ్గువిడిచి కొడుకు దగ్గరికి వెళ్ళాను బాబూ! అలా వెళ్ళటం తప్పంటావా బాబూ! వృద్ధాప్యంలో తల్లిని చూడాల్సిన అవసరం కొడుక్కి లేదా బాబూ? కాని నే వాశించింది జరగలేదు బాబూ! అత్తగారినని అభిమానం కూడా లేకుండా నా కోడలు నన్ను నానా మాటలూ మాటాడేది. ఈసడించుకొనేది. అయినా అన్నీ భరించేదాన్ని. ఎందుకో తెల్సా బాబూ! కొడుకు దగ్గరే ఉండాలనే బలమైన కోరిక నాలో ఉండటం వల్ల నా కోడలు నన్నెన్ని విధాల అవమానించినా, ఈసడించుకున్నా భరించేదాన్ని, సహించేదాన్ని. కాని బాబూ! మనిషికి సహనం ఎంతకాలం ఉంటుంది? ఎంతకాలం కోడలు పెత్తనం భరించగలను? అయినా భరించాను. కాని నామీద లేనిపోనివి కల్పించి భర్తకు మారిపోసేది. పెళ్ళాంమీది తీపికొద్దీ కన్న తల్లిననే అభిమానం కూడా లేకుండా కొడుకు నన్ను నానా మాటలూ అనేవాడు. ప్రతి చిన్న విషయానికీ పెళ్ళాన్నే సమర్థించేవాడు. బాబూ! కోడలు పరాయిది. ఆమె ఈసడించుకున్నా, అవమానించినా తప్పులేదు. కాని నా రక్తం పంచుకొని పుట్టి, నా చేతులలో పెరిగిన నా కొడుకే నన్ను నానా మాటలూ అని అవమానిస్తుంటే భరించలేకపోయేదాన్ని బాబూ! ఆత్మాభిమానాన్ని చంపుకొని కొడుకు దగ్గర ఉండటంకంటే ఇక్కడే ఈ ఇంట్లోనే ఒంటరిగా ఉండటం మేలనుకొని వచ్చేశాను బాబూ!" అనేది బామ్మగారు ఏడుస్తూ.

బామ్మగారు అలా కుళ్ళి కుళ్ళి ఏడుస్తుంటే నాకు నిజంగా బాధనిపించేది. అయినా మనం నిమిత్తమాత్రులం. బామ్మగారిని ఓదార్చగలనే కాని ఆమె లోటుని పూడ్చగలనా?

అందుకే అనేవాణ్ణి—"బామ్మా! బాధపడకండి. ఈ భూమ్మీద పుట్టిన ప్రతి ప్రాణికీ కష్టాలు రాకుండా పోవు. కష్టాలు పడిన ప్రతి మనిషికీ ఏదో ఒకరోజున మంచిరోజులు కూడా రాకుండా పోవు. బాధపడకండి" అని.

నా మాటలకి అదోమాదిరిగా నవ్వేది బామ్మ.

నేను నా ఆలోచనల్లో పడిపోయేవాణ్ణి అన్నం తినడం మానేసి.

"ఏమిటో వెధవ గోల! నా బాధలు చెప్పుకుంటూ నిన్ను అన్నం కూడా సరిగ్గా తిననివ్వడం లేదు. తిను బాబూ! తిను! ఇంకొంచెం పాయసం వడ్డించేదా?" అనేది బామ్మగారు టాపిక్ మారుస్తూ.

అలాంటి బామ్మగారు ఈ రోజు మా బ్రతుకుల్లో ఉన్నారు. నాలో తన కొడుకుని చూచుకుంటూ, తన బాధల్నీ, మనోవ్యథనీ మరచిపోవాలని ప్రయత్నించే బామ్మగారు—ఈ బంధాల్ని త్రెంచుకొని మరో లోకానికి ప్రయాణానికి




Swastika/SC/1163 TL

సిద్ధమవుతున్నారు.

ఎలా ? ఎలా ?

ఆలోచనలు ఉక్కిరి బిక్కిరి చేస్తుంటే— ఎలాగో ఇల్లు చేరుకున్నాను.

*  *  *

"బామ్మా!"

కళ్ళు తెరిచి చూచింది బామ్మ.

"ఇదిగో బామ్మా! ఈ మాత్ర వేసుకుని కొంచెం కాఫీ త్రాగండి" అంటూ బామ్మగారిని కూర్చోబెట్టి, ఆమె ప్రక్కనే కూర్చొని మాత్ర ఆమె నోటిలో వేసి, కాఫీ గ్లాసు ఆమె నోటి దగ్గర ఉంచాను.

కాఫీ త్రాగుతూ బామ్మగారు నా కళ్ళల్లోకి చూశారు.

ఆమె చూపులు నన్ను కలవరపెడుతున్నాయి. ఏదో మాట్లాడాలని నోరు తెరిచింది కాని మాట్లాడలేక మౌనంగా ఉండిపోయింది.

కాని ఆమె మాట్లాడాలనుకున్న దేమిటో నా కర్థమైంది. అందుకే అన్నాను "చూడు బామ్మా! మరీ అంతగా బాధపడితే ఎలా? ఈ పరిస్థితుల్లో నేను కాకపోయినా, మరొక రెవరున్నా ఇలాగే చేసేవాళ్ళు. మీరు బాధపడకండి. స్థిమితంగా పడుకోండి. రేపటికి మామూలు మనిషై పోతారు" అన్నాను బామ్మగారికి కాఫీ త్రాగించి మంచంమీద పడుకోబెడుతూ

నా మాటలద్వారా బామ్మగారికి కొంతలో కొంతైనా ఉపశమనం కలిగించాలని నా ప్రయత్నం. కాని అలా అంటే అన్నానే కాని— బామ్మగారికి జబ్బు తగ్గిపోతుందా? ఎప్పటిలాగే మామూలుగా తిరగగలుగుతుందా? లేక...లేక...

ఎన్నో అనుమానాలు. ఒకటి తర్వాత మరొకటి. నన్ను ఉక్కిరి బిక్కిరి చేసేస్తున్నాయ్.

"బాబూ! అన్నం తిన్నావా?" నా ఆలోచనలకి అంతరాయం కలిగిస్తూ బామ్మగారు అడిగారు.

తినలేదు—అని అంటే, ఎక్కడ బాధపడి పోతారోనన్న ఉద్దేశంతో ఒక చక్కటి అబద్ధం చెప్పాను. "మీకు ఇందాక మందులు తేవడానికి బజారుకు వెళ్ళినప్పుడు తినేసి వచ్చాను బామ్మా!" అని.

నా జవాబు విని బామ్మగారికి మనసు కుదుట పడినట్లుంది. కళ్ళు మూసుకొని పడుకొంది.

నేను బామ్మగారి మంచంమీదినుండి లేచి ఈజీ చెయిర్ ఒకటి తెచ్చుకొని బామ్మగారి మంచం ప్రక్కనే వేసుకొని ఏదో నవల చదువుతూ కూర్చున్నాను.

పేరుకి నవలైతే చదువుతున్నానే కాని పేజీలు కదలటం లేదు, కథ నా బుర్రలోకి ఎక్కడం లేదు.

నా బుర్రమాత్రం ఆలోచిస్తోంది మరో ప్రక్కన.

బామ్మగారు చనిపోతే ఎలా?

అసలు బామ్మగారికి కొడుకుని చూడాలని ఈ సమయంలో అనిపిస్తోందా? లేదా?

అందుకే అడిగాను—"బామ్మా! మీ అబ్బాయికి కేబుల్ ఇప్పించమంటారా?"

బామ్మగారు నవ్వారు. అది జీవం లేని నవ్వు.

"వద్దులే బాబూ! అయినా ఇప్పుడు నాకేమైందని? ఏదో కొద్దిపాటి జ్వరానికే మరీ అంతలా బెంబేలు పడిపోతే ఎలా బాబూ! అదే తగ్గిపోతుంది" అంది బామ్మగారు నవ్వుని ముఖంమీద పులుముకొని. ఆ నవ్వు తెచ్చి పెట్టుకున్న నవ్వేనని అర్థమైపోతోంది.

"కావచ్చు బామ్మా! కాని మీ ఆరోగ్యం బావుండనప్పుడు కనీసం ఈ విషయం మీ అబ్బాయికి తెలియపర్చడం నా విధి కాదా?" అన్నాను బామ్మగారికి నచ్చజెప్పే ఉద్దేశంతో.

కాని బామ్మగారు నా మాటల్ని వినే స్థితిలో లేరు.

"వద్దులే బాబూ! వద్దు...నువ్విచ్చిన కేబుల్ అందుకొని తీరా ఇక్కడికి వచ్చాక, నా పరిస్థితిని చూచి కేవలం జ్వరానికే మమ్మల్ని ఇంతలా కంగారుపెట్టాలా? ఇదేమైనా ప్రక్కనే ఉన్న పల్లెటూరనుకున్నావా? అలా కాని ఖర్చుతో నీ ముందు వచ్చి వాలడానికి? ఛీ! ఛీ! మేమెంత దూరంనుండి వచ్చామో తెలుసా? మేమెంత శ్రమ పడి ఎంత ఖర్చు పెట్టుకొని వచ్చామో తెలుసా? ఆమాత్రం ఆలోచించకుండా ప్రతి చిన్నదానికీ కేబుల్ చెయ్యాలా? అని అబ్బాయినా, కోడలైనా నామీద విరుచుకు పడతారు. నా దుమ్ము దులిపేస్తారు...వద్దులే బాబూ! వద్దు!!" అంది బామ్మగారు వణికిపోతూ.

నాకు బామ్మగారిని చూస్తే ఎక్కడలేని జాలి వేసింది. పాపం కొడుకుని చూడాలని మనసులో ఉన్నా, కొడుకూ, కోడలూ ఎక్కడ విరుచుకు పడతారోనని వణికిపోతోంది.

'బామ్మ! మీ రక్తకంటున్నట్లు కేవలం జ్వరం మాత్రమే కాదు. మీకొచ్చింది ఏదో విష జ్వరమట! మీకు చాల సీరియస్‌గా ఉందట! డాక్టరుగారు చెప్పారు. అసలు ఈ రాత్రి కూడా గడుస్తుందో లేదో చెప్పడం కష్టమని కూడా డాక్టరుగారు చెప్పారు' అని బామ్మగారితో చెప్పాలనుకున్నాను. కాని అలా చెప్పలేకపోయాను. చెప్పితే బామ్మగారు ఆ షాక్‌తో ఇప్పుడే చనిపోవచ్చు. బ్రతికినంతసేపైనా దిగులు లేకుండా బామ్మగారు గడపాలని నా ఉద్దేశం. ఆ ఉద్దేశంతోనే డాక్టరుగారు చెప్పిన విషయాన్ని మభ్యపెట్టి బామ్మగారికి ఎంతగానో నచ్చజెప్పను బామ్మగారి కొడుక్కి కేబుల్ ఇప్పిస్తానని.

అయినా బామ్మగారు పసిపిల్లలా నా మాట వినలేదు.

'అదేంటి బాబూ! ఒక వేళ నేను చనిపోతే నువ్వు నన్ను ఇలాగే వదిలేస్తావా బాబూ! దహనం చెయ్యవా ఏమిటి? ఈ మాత్రం కర్మకు కాల్చ డానికి అంత దూరం నుండి నా కొడుకు రావాలా బాబూ?" అంది బామ్మగారు ఎంతో బాధతో.

నిజంగా ఒక కన్నతల్లి తన కడుపు చించుకుని పుట్టిన తన సొంత కొడుకుని గురించి అంత బాధతో మాట్లాడుతుంటే ఆ కన్నతల్లి గుండెల్లో ఎంతో బాధ వ్యథ, బాధలు రగులుతుందో అర్థమైపోతుంది. బామ్మగారి విషయం ఎలా ఉన్నా బామ్మగారి మాటలు వింటుంటే నా గుండెను ఎవరో





దీర్ఘ వ్యాధులకు ఉత్తమ వైద్యం



నరముల బలహీనత
శామెఖ్ఖికీ యువ్వనశక్తి
హెర్నియా చర్మవ్యాధులకు
పోస్టు ద్వారా కూడా కలదు
పరిణామం (బుడ్డ)
మూత్రవ్యాధులకు
ఆపరేషన్ లేకుండా-రండి

డా॥ దేవర, పోస్ 55, మార్కెట్ వద్ద, తెనాలి
బ్రాంచి: 5/1వ లైను, బ్రాడీపేట, గుంటూరు-2

మీకు బేబి/బాబు కావాలా



ఆపరేషన్, ఇతర వైద్య చికిత్సలచే నిరాశ చెందిన సోదరీమణులు అనేకులు మా వలన సంతానవతులయి ఇచ్చిన యోగ్యతాపత్రాలు కలవు. స్త్రీ పురుష వంధ్యాదోషనివారణ నిపుణులు. ఉచిత వివరములకు

శ్రీ నాగార్జునమూలికకుటీరం
రల్వే స్టేషన్‌వద్ద, రామాలయం వీధి,
తెనాలి - 2

దేహపుష్టికి ఆరోగ్యానికి
పండిత డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

మండువేసవిలో చల్లని గాలికి

ఉషా
టేబుల్ మరియు సీలింగ్ ఫ్యాన్లకు
సంప్రదించండి
శ్రీసీతారామా ఎలక్ట్రికల్స్
సామారంగం చౌక్
విజయవాడ-520001
ఫోన్: 74039.

తట్టి కారుతో నొక్కుతున్నట్లనిపించింది.

కొంచెం సేపటికి నన్ను నేను తమాయించుకున్నాను.

“ఊరుకోండి బామ్మా! అవేం మాటలు! మీకేమైందని ఇప్పుడు? నేను లేనూ. మీరు మాట్లాడకుండా విశ్రాంతి తీసుకోండి” అన్నాను బామ్మగారిని ఓదార్చే ఉద్దేశంతో.

బామ్మగారు కళ్ళు మూసుకున్నారు.

ఉన్నట్టుండి బామ్మగారి నోటినుండి ‘బాబూ! నీ లాంటి యోగ్యుడైన కొడుకుని కన్న నీ తల్లి దండ్రులు ధన్యులు బాబూ! ధన్యు’ అనే మాటలు గొణుగుతున్నట్లు బయటికి వెలువడినై.

ఆ మాటలు నన్ను నేను సింహావలోకనం చేసుకునేట్లు చేసినై. నా బాధనీ నా మనోవ్యథనీ నా కళ్ళ ముందు నిలిపినట్లైంది.

పిచ్చిగా తల పీక్కున్నాను.

నా బాధను ఎవరితో చెప్పుకోను?

ఎవరితో చెప్పుకుంటే నా బాధ తీరుతుంది. నా వ్యథ చల్లారుతుంది?

‘అవును బామ్మా! అవును. మీ దృష్టిలో నేను యోగ్యుణ్ణి. నా లాటి కొడుకుని కన్నందుకు నా తల్లిదండ్రులూ యోగ్యులూ. పుణ్యాత్ములూనూ. ని బామ్మా! నాకా అదృష్టం లేదు. మీ దృష్టిలో మీ రెంత దురదృష్టవంతులో నా దృష్టిలో నేనూ అంతకంటే దురదృష్టవంతుణ్ణి. అవును బామ్మా. నే చెప్పేది నిజం. అక్షరాలా నిజం.

‘నేను పుట్టగానే తల్లిని పొట్టన పెట్టుకున్నాను. తల్లి ప్రేమ ఇలా ఉంటుంది అని ఊహామాత్రంగానైనా చవి చూడలేకపోయిన దురదృష్టవంతుణ్ణి. తల్లి ప్రేమ కరువైన నాకు కనీసం తండ్రి ప్రేమైనా దక్కుతుందని ఆశించాను. ఆరాటపడ్డాను. ఆఖరికి తండ్రి ప్రేమనుకూడా పొందలేకపోయాను. నాకు ఊహ తెలిసే నాటికే నా తండ్రి మరో పెళ్ళి చేసుకున్నాడు. ఆ వచ్చినావిడ మా నాన్నకు భార్య కాగలిగిందే కాని, నాకు తల్లి కాలేకపోయింది. పిన్నిలో నా తల్లిని చూసుకోవాలనీ, ఆమెనుండి నాకు దూరమైన మాతృప్రేమను పొందాలనీ నే నెంతగానో ఆశించాను. ఆరాట పడ్డాను. కాని ఆశలా ఆరాటమూ నిజం కాలేదు.

‘నా పిన్ని నన్నెనాడూ ప్రేమగా దగ్గరకు తీసుకోలేదు. ఆప్యాయంగా అన్నం పెట్టలేదు. బిడ్డగా కడుపులో దాచుకోలేదు. నన్ను నిద్ర పుచ్చలేదు. కేవలం నేను అందరి పళ్ళ కోసం అరులు చాచేవాడినేమో అనిపిస్తుంది. పోనీ నాన్న అయినా నాకు తల్లి లేని లోటు తీరుస్తాడనీ, నాకా ఆలోచనే రానివ్వకుండా చేస్తాడనీ ఊహించాను. ఆ విషయంలో కూడా నాకు నిరాశే ఎదురైంది. పిన్ని మోహంలో పడి నాన్న నన్ను నిర్లక్ష్యం చేసేవాడు. దానికి తోడు పిన్నికి సంతానం కలగటంతో నేను మరీ పరాయి వాడినై పోయాను. అటు తల్లి ప్రేమకూ, ఆప్యాయతకూ ఇటు తండ్రి ప్రేమకూ, ఆదరణకూ దూరమైపోయి ఎంతగానో కుమిలి పోయాను. ఒంటరిగా చీకటిలో కూర్చుని నా దురదృష్టానికి లోలోపలే కుమిలి కుమిలి ఏడ్చేవాడిని.

‘అలాగే పెరిగి పెద వాడ్నయ్యాను. పెద్ద చదువులు చదవాలని నాలో ఆశ ఉన్నా చదివించడానికి నాన్న ఒప్పుకోలేదు. అందుకే స్కూల్ ఫైనల్ తోనే నా చదువుకి బ్రేకులు పడ్డాయి. బతుకు తెరువు చూసుకోవాలనిన బాధ్యతకూడా గుర్తు చేశారు. అమ్మా నాన్న అందుకే ఉద్యోగాన్వేషణలో పడి తిరిగి తిరిగి ఆఖరికి గుమాస్తాగా స్థిరపడి పోయాను.

‘కాని బామ్మా! నా బాధంతా ఒక్కటే! నన్ను చదువు మానిపించి, నా తమ్ముళ్ళని పెద్ద పెద్ద చదువులు చదివిస్తున్నా నేను బాధ పడలేదు. నన్ను నిర్లక్ష్యం చేసి నా తమ్ముళ్ళని ఆదరించినా నేను బాధపడలేదు. కాని నా కన్న తండ్రి నన్ను పరాయి వాడిగా చూస్తుంటే కుమిలి పోయాను. అందుకే బామ్మా! అందరి ప్రేమకూ దూరమైన నేను మీరు చూపించే ప్రేమకూ ఆప్యాయతకూ బందీని అయ్యాను. మీకు దగ్గరయ్యాను. నా తల్లిని మీలో చూసుకో గలుగుతున్నాను. అటు వంటి నేను ఇక మీదట ఈ కాస్త అదృష్టాన్నికూడా దూరమై పోతున్నాను. ఇక ముందు మీ ప్రేమకూడా దూరమై పోబోతోంది. ఇప్పుడు చెప్పు బామ్మా! ఎవరు అదృష్టవంతులో ఎవరు దురదృష్టవంతులో. మీ రన్నట్లు నేను నిజంగా అదృష్టవంతుణ్ణేనా? చెప్పు బామ్మా? చెప్పు?”

అని అడగాలనుకున్నాను.

కాని అడగలేకపోయాను. నిజాన్ని చెప్పి అసలే మనశ్శాంతి లేకుండా బాధ పడుతున్న బామ్మగారికి నా బాధలూ చెప్పుకుని మరింత మనశ్శాంతిని దూరం చెయ్యడం ఏమంత సమంజసంగా ఉంటుంది?

అందుకే మౌనం వహించాను.

“బాబూ” నా ఆలోచనలకి అంతరాయం కలిగిస్తూ బామ్మగారు పిలిచారు.

“ఏమిటి బామ్మా?”

“బాబూ! నేను నీకేమవుతాను బాబూ! నా కోసం నువ్వెంతగా బాధ పడుతున్నావ్?” నేను చెప్పే జవాబు వినాలని ఆశగా నా ముఖం లోకి చూస్తూ అడిగింది బామ్మగారు.

నే నూహించని ప్రశ్న అది.

అయినా తప్పదు. జవాబు చెప్పాలి.

“బామ్మా! నాకు మీరు ఏమౌతారు. మీరు

ఉమేష్ యోగ దర్శన్
(ప్రథమ ముద్రణ)
(ఇంగ్లీషులో కూడా లభించును)
ధర: హిందీ (రు. 30/-); ఇంగ్లీషు (రు. 30/-) పోస్టు ఖర్చులు అదనం : 3/-
శ్రీ రామ్‌తీర్థ్ యోగాశ్రమ్

మీకూ ఏమీ కాను. అసలు ఈ ప్రపంచంలో ఎవరికీ ఎవరూ ఏమీ కారు. కాని బామ్మా! మానవత్వం ఉన్న ఏ ఇద్దరైనా వారిద్దరి మధ్య ఎటువంటి బంధుత్వమూ, స్నేహమూ రక్తసంబంధమూ లేకపోయినప్పటికీ, ఒకరికి ఒకరు ఏమైనా కాగలరు. ఒకరి కోసం ఒకరు ఏమైనా చెయ్యగలరు. అదే బామ్మా మీకూ, నాకూ మధ్య ఉన్న సంబంధం" అన్నాను.

నా జవాబు విని నిర్లిప్తంగా నవ్వింది బామ్మగారు.

"అంతే బాబూ! అంతే". ఆయాసం ముంచుకు రాగా దగ్గు తెరలు మనిషిని ఉక్కిరి బిక్కిరి చేస్తుంటే మాట్లాడలేక అలాగే నా కళ్ళల్లోకి జాలిగా చూస్తూ ఉండిపోయింది.

"ఊరుకోండి బామ్మా! మీరు బాధపడకుండా కాస్సేపు కళ్ళు మూసుకు పడుకోండి" అంటూ బామ్మగారికి దుప్పటి కప్పాను.

బామ్మగారు మరి మాట్లాడలేదు. కళ్ళు మూసుకుని నిద్ర పోవడానికి ప్రయత్నం చేస్తున్నారు.

నేను నవల చదవాలని పేజీలు తిప్పాను.

పేజీలు తిరుగుతున్నాయి.

కాని కథ నా బుర్రలోకి ఎక్కడ లేదు.

నా ఆలోచనల నిండుగా బామ్మగారు.

బామ్మగారు చనిపోతే!

తప్పదు. చనిపోవడం మాత్రం ఖాయం.. అక్షరాల నిజం. కుర్ర డాక్టరు చెప్పిన మాటలు అక్షరాలా నిజమై తీరుతాయి. ఒక వేళ అలా జరిగితే! నా కర్తవ్యం నేను నెరవేర్చాలి కదా! బామ్మగారి కొడుక్కి ఈ విషయం తెలియ జేయడం నా కర్తవ్యం కాదా?

కాని బామ్మగారు అందుకు ఒప్పుకోవడం లేదు. బామ్మగారు ఒప్పుకున్నా, ఒప్పు కోకపోయినా నా కర్తవ్యం నేను నెరవేర్చాలి.

కాని ఎలా? ఎలా నెరవేర్చాలి?

బామ్మగారికి తెలీకుండా ఆ పని చెయ్యాలి. అతడి అడ్రసు నా కెలాగూ తెలుసు. ఒకటి రెండు సార్లు నా చేతనే అతగాడికి ఉత్తరాలుకూడా రాయించింది బామ్మగారు.

పుస్తకం చదువుతున్నట్లు నటిస్తూ, బామ్మగారి ముఖంలోకి చూశాను. బామ్మగారు నిద్ర పోతున్నారు.

అందుకే నెమ్మదిగా లేచి బయటకు నడిచాను.

* * * *

బామ్మగారి అబ్బాయికి లైట్‌నింగ్ కాల్ ఇచ్చి ఇల్లు చేరుకునేసరికి బామ్మగారి పరిస్థితి విషమించింది.

అంతలోనే అంతగా పరిస్థితి విషమిస్తుందని నే నూహించలేదు. అలా ఊహించినట్లయితే అసలు బామ్మగారిని వదిలి పెట్టి బయటకి వెళ్ళకుండా ఉండేవాణ్ణి.

బామ్మగారు నన్ను చూస్తూనే— "బాబూ! వచ్చావా?" అంది.

ఆ క్షణంలో ఆమె కళ్ళలో మెరిసిన మెరుపు నిజంగా నన్ను కదిలించి వేసింది.

నేను వెళ్ళి బామ్మగారి మంచం మీద కూర్చుని బామ్మగారి తలను నా ఒడిలో పెట్టుకున్నాను.

బామ్మగారు రక్తం కక్కుకుంటున్నారు. అప్పటికి ఎన్ని సార్లు అలా రక్తం కక్కారో నాకు తెలీదు కాని, నేను వెళ్ళేసరికి మంచం మీదా, నేల మీదా రక్తం పడి గడ్డలు కట్టుకుని ఉంది. నేను వెళ్ళిన తరవాత కూడా రెండు సార్లు రక్తం కక్కారు.

ఆ రక్తాన్ని చూస్తుంటే నాకు కళ్ళు తిరుగుతున్నట్లైంది. మరో పక్క భయం న న్నావహిస్తోంది. బామ్మగారు చచ్చిపోతారు. ఎలా? ఎలా?

"బామ్మా! డాక్టర్ని పిలుచుకు వస్తాను" అన్నాను బామ్మగారి పరిస్థితి క్షణ క్షణానికి దిగజారిపోతుంటే.

బామ్మగారు వద్దని చేతో వారించింది.

"బాబూ! నే నసలు చని పోయే ముందు నిన్ను చూస్తానని అనుకో లేదు. నిన్ను చూడకుండా నా మనసులోని కోరిక నీతో చెప్పకుండానే ప్రాణాలు వదిలేస్తానేమోనని కుమిలి పోయాను. దేవుడు దయామయుడు, బాబూ! నా మొర ఆలకించాడు. నిన్ను నా కళ్ళకి చూపించాడు. అది చాలు బాబూ! ఆ అదృష్టం చాలు. అందుకే బాబూ! ఇటువంటి స్థితిలో ను వ్వెక్కడికీ వెళ్ళొద్దు. నా కిప్పుడు నా భవిష్యత్తు తెలిసిపోతోంది, బాబూ! నువ్విప్పుడు శ్రమపడి డాక్టర్ని పిలిపించినా నేను బతకను బాబూ! నేను బతను. నా మరణం నాకు తెలిసిపోతోంది. దేవుడు నన్ను పిలుస్తున్నాడు. నే వెళ్ళి పోతున్నాను, బాబూ!"

బామ్మగారు మరోసారి రక్తం కక్కుకున్నారు.

"బాబూ! నా కొడుకు కోసం కాకపోయినా, నీ కోసమైనా — నా కోసం బాధపడే నీ కోసమైనా నాకు బతకాలనుంది బాబూ! కాని, బాబూ! నా కీ భూమ్మీద నూకలు చెల్లి పోయాయి. ఈ భవబంధాలన్నీ తెంచుకుని వెళ్ళి పోతున్నాను. అదేమిటి, బాబూ! ఏడుస్తున్నావా? నా కోసం ఏడుస్తున్నావా? ఊరుకో బాబూ! ఊరుకో. నా కన్న కొడుకే నా కోసం ఏ నాడూ బాధ పడలేదు. అందుకే, బాబూ! ప్రాణంపోతున్న ఈ సమయంలో కూడా నాకే దిగులూ లేదు. నా కోసం కంట తడి పెట్టుకునే ఒక ప్రాణి నా చెంతన ఉన్నాడని నా కెంతగానో ఆనందంగా ఉంది, బాబూ! నే నిప్పుడు ఒంటరిదాన్ని కాదు. నేను దిక్కులేని చావు చావడం లేదు. నాకూ దిక్కుంది. నా శవానికి కావలసిన మర్యాదలన్నీ జరుగుతాయి. నా కా నమ్మకం ఉంది. బాబూ! నా నమ్మకం వమ్ము చెయ్యవు కదూ! నా ఆఖరి కోరిక తీరుస్తావా, బాబూ?"

బామ్మగారు మాట్లాడటం ఆపి నా ముఖంలోకి చూశారు. ఆయాసం ఆమెను ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. దగ్గు తెరలు తెరలుగా వస్తోంది. అయినా ఆమె అనర్గళంగా మాట్లాడుతూంది. అటువంటి పరిస్థితిలో ఆమెనుమాట్లాడనివ్వటమే సమంజసంగా తోచింది నాకు. ఎందుకంటే ఇక బామ్మగారు మాట్లాడబోయి మాట్లాడరు. మహా అయితే ఇంకొద్ది నిమిషాలు బతుకుతుందేమో! ఈ కాస్సేపైనా బామ్మగారిని ఫ్రీగా మాట్లాడనిచ్చి బామ్మగారి ఆవేదన కొంతవరకు తగ్గించుకోనిస్తే ఆమెకు మనశ్శాంతి కొంతవరకైనా తీరుతుందని నా అభిప్రాయం.

అందుకే బామ్మగారిని మాట్లాడ వద్దని వారించ లేదు.

మళ్ళీ బామ్మగారు నా ముఖం లోకి చూశారు ఆశగా.

నాకు దుఃఖం ఆగటం లేదు. తల్లి ప్రేమ అంటే ఎలా ఉంటుందో తెలీని నాకు తల్లి ప్రేమ ఇలా ఉంటుంది అని చవి చూపించిన బామ్మగారిలో నా కిప్పుడు నా తల్లి కనిపిస్తోంది. నా తల్లే చావు బతుకుల్లో ఉన్నట్లూ, తన ఆఖరి కోరికేదో నన్ను తీర్చమని అర్థిస్తున్నట్లు అనిపిస్తోంది నాకు.

అందుకే అప్రయత్నంగా "అమ్మా" అంటూ బావురుమన్నాను.

నా పిలుపు బామ్మగారిని ఉబ్బి తబ్బిబ్బు చేసింది.

తన్మయంగా "బా...బాబూ!" అంది. ఆ తరవాత ఆమె కంఠం బొంగురు పోయింది దుఃఖం ఆమె కంఠాన్ని మూగ చేసింది.

ఎప్పుడూ ఏ నాడూ నేను 'అమ్మా' అని బామ్మగారిని పిలవ లేదు. కాని, ఈ రోజు అసంకల్పితంగా అలా అమ్మా అని పిలిచాను. అది కేవలం దైవేచ్ఛ మాత్రమే. ఆ పిలుపులో కోటి జన్మల అనుబంధం ఉన్న అనుభూతి నా లోనూ, బామ్మగారిలోనూ.

"బాబూ!"

"అమ్మా!" తన్మయంతో బామ్మగార్ని కావిలించు కున్నాను.

"బాబూ! నా కిక ఏ దిగులూ లేదు. నిశ్చింతగా నీ చేతుల్లో కన్ను మూస్తాను. కాని బాబూ, నా తల కొరివి మాత్రం నువ్వే పెట్టు బాబూ! నువ్వే పెట్టాలి. అదే, బాబూ, నా ఆఖరి కోరిక. తీరుస్తావు కదూ?" ఆశగా బామ్మచే తని చాపిరు.

బామ్మగారి చేతిలో చెయ్యి వేశాను.

అంతే!

అదే ఆఖరి కోరికైనట్టూ, ఇక ఈ భూమ్మీద కోరిక లన్నీ తీరి పోయినట్లూ సంతోషంగా ఏ దుఃఖమూ, విచారమూ, దిగులూ లేనట్లు ఆల వాల్చేసింది.

"అమ్మా. అమ్మా!" బావురుమన్నాను.

అలా ఎంత సేపు బామ్మగారి శవం మీద పడి రోదిస్తూ ఉండి పోయానో నాకే తెలీదు. ఎవరో నా భుజం తడుతుంటే లేచాను.

నా చుట్టూ చుట్టుపక్కల ఇళ్ళవాళ్ళు—బహుశా నా ఏడుపుకి వచ్చి ఉంటారు.

"బాబూ! ఎంత సేపని అలా ఏడుస్తూ కూర్చుంటావు. అయినా అలా ఏడుస్తూ కూర్చుంటే పనులు జరుగుతాయా? లే. లే. లేచి జరగవలసిన తతంగం చూడు. కొడుకు ఎప్పుడు వస్తాడో, ఏమో! అంత వరకూ శవాన్ని ఇంట్లో పెట్టుకోవటం ఏం బాగుంటుంది?" అంటున్నారు ఆ వచ్చిన వాళ్ళు.

అవును. బామ్మగారి ఆఖరి కోరిక తీర్చాలి. అది నా బాధ్యత!

కర్తవ్యం గుర్తొచ్చింది.

లేచి నిలబడ్డాను. ★

---

## దూరం

ఆడదాన్ని ప్రేమించినప్పుడు మగాడు ఏప్రిల్ ఫూల్, పెళ్ళాడినప్పుడు డిసెంబర్ ఫూల్.

— షేక్స్‌పియర్